కథ

# రేపటి మునుపు

బి.పి.కరుణాకర్

**నా నలభయ్యో ఏట నా భార్య చనిపోయింది. నాకు ఇద్దరు ఆడపిల్లలు. అప్పట్లో స్కూల్లో చదువుకుంటూండే వాళ్లు. నా బంధువులు మిత్రులు నన్ను మళ్లీ పెళ్లి చేసుకోమని సలహాలిచ్చినా చేసుకోవాలనిపించలేదు.**

పిల్లలకు మంచిగా చదువులు చెప్పించి పెళ్లిళ్లు చేసి నా బాధ్యతలు నిర్వర్తించేసరికి యాభయి అయిదులో పడ్డాను. ఇంకో అయిదేళ్ల సర్వీసు ఉంది. పిల్లలు కాపరాలకు వెళ్లిపోయాక ఒంటరిననే భావన ఎక్కువ కాసాగింది. ఆఫీసులో అంటే ఏదో విధంగా సమయం గడిచిపోతుంది. ఇంట్లో సమయం గడిచేది కాదు. నాలుగు మాటలు చెప్పడానికి, వినడానికి ఎవరూ ఉండరు. ఓపిక ఉంటే భోజనం తయారుచేసుకుని తినేవాడిని. లేదనిపిస్తే ఏ హోటల్‌కు వెళ్లో తినేవాడిని. రాన్రాను ఏకాకి జీవితం విసుగు పుట్టడం మొదలెట్టింది.

ఆ మధ్య సదానందం నా దగ్గరకు వచ్చినప్పుడు అన్నాడు, "అన్నా, ఇప్పటికయినా మించిపోయిందేమీ లేదు. నీకు ఒక తోడు ఉండాలి. లేకపోతే తర్వాత్తర్వాత ఇంకా బాధపడతావు. వరంగల్‌లో నాకు తెలిసినావిడ, సరస్వతి, అని ఉంది. ప్రయివేటు స్కూల్లో టీచరుగా పనిచేస్తోంది. నలభయి అయిదు సంవత్సరాలుంటాయి. భర్త నుండి విడాకులు తీసుకుందనుకుంటాను. బావుంటుంది. నీ గురించి ఆమెతో మాట్లాడమంటే మాట్లాడతాను".

"పిల్లలా?" అడిగాను.

"ఒక కొడుకు ఉన్నాడు. ఇంటరు పూర్తి చేశాడు. డిగ్రీలో చేరినట్టుంది".

ఏ మూడ్‌లో ఉన్నానో, ఏమో "సరే. మాట్లాడు" అన్నాను. అదే నేను చేసిన పొరపాటు.

"సరస్వతి ఫోను నెంబరు నాకు తెలియదు. ఈసారి వరంగల్ వెళ్లినప్పుడు ఆమెతో మాట్లాడి ఆమెకూ ఇష్టమయితే ఆమెకు నీ ఫోను నెంబరు ఇస్తాను".

"వయసులో పదేళ్లు తేడా ఉంది కదరా?"

"ఆమెకు నీ వయసు తదితర వివరాలు చెబుతాను. తన ఫోను నెంబరిస్తే తనకు ఆ తేడా అభ్యంతరం లేనట్టు అనుకోవచ్చు కదన్నా. మధ్యవర్తులు లేకుండా ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం మంచిది కదా?"

తలూపాను. సదానందం బారిన పడుతున్నట్టుగా అనిపించింది. అతను ఒక ప్రయివేటు టెలికమ్యూనికేషన్ సంస్థలో పని చేస్తున్నాడు. విజయవాడలో ఒక భార్య, నర్సరావుపేటలో మరొకావిడ ఉందని విన్నాక, "అదేమిత్రా?" అని అడిగితే, "అదేంకాదన్నా, అంత అదృష్టమా నాకు? ఒక్క భార్యతోనే వేగడం కష్టమన్నా. భార్య లేదు కాబట్టి నీకేం తెలియదు" అని నా మాట మించి దూకేశాడు. చాలాసార్లు నిజం చెబుతున్నట్టు అనిపించదు. నమ్మబలుకుతుంటాడు. వాళ్లిద్దరినీ తప్పించుకోడానికి విశాఖ నుండి హుబ్లీ వరకు డ్యూటీల మీద డ్యూటీలు వేయించుకుని తిరుగుతుంటాడు. పనిలో పనిగా పెళ్లి సంబంధాలు చూస్తుంటాడు. ఇళ్లప్లాటులు అమ్ముతుంటాడు.

"ముందొక మాట చెప్పు, ఈ వయసులో నువ్వు పెళ్లి చేసుకోడానికి నీ పిల్లలకు ఏ అభ్యంతరం ఉండదు కదా?" అడిగాడు.

"వాళ్లకు చెప్పే పద్ధతిలో చెబుతాను. నా మాట కాదంటారని అనుకోను".

వారం తర్వాత సరస్వతి నుండి ఫోను వచ్చేసరికి ఆశ్చర్యం వేసింది. నా వయసు తెలిశాక ఆమె నాకు ఫోను చేస్తుందని అనుకోలేదు.

"మీ గురించి మీ తమ్ముడు చాలా బాగా చెప్పాడండీ. అతనితో మీరు వరంగల్ వచ్చి ఉంటే బావుండేది. మీరు నన్ను చూసినట్టూ ఉండేది. మేమూ మిమ్మల్ని చూసి ఉండేవాళ్లం..." కలుపుగోలు వ్యక్తిలా ఉంది.

నాకు ఆడవాళ్లతో మాట్లాడడం చేతకాదు. బిడియపడుతుంటాను.

"వీలు చూసుకుని తప్పకుండా వస్తాను" అన్నాను.


"వయసులో అన్ని సంవత్సరాలు తేడా ఉన్నా నాకు అభ్యంతరం లేదు... ఇప్పుడంటే మీకు ఎటువంటి బాధ్యతలు లేవు. నాకు ఉన్నాయండోయ్..."


"చెప్పండి"

"నాకు డిగ్రీ మొదటి సంవత్సరం చదివే కొడుకు ఉన్నాడు. ఒహవేళ... మన పెళ్లి అయితే, వాడు మనతో ఉండొచ్చు కదా?"

ఆ మాట సదానందం చెప్పాడు. "ఉండొచ్చు" అన్నాను.

"మా అమ్మ చనిపోయి మూడు సంవత్సరాలయ్యాయి. నాన్న రైల్వేలో పనిచేసి రిటైర్ అయ్యారు. ఆయనకు డెబ్బయి సంవత్సరాలుంటాయి. పెన్షన్ వస్తుంటుంది. ఆయన కూడా మనతో..."





"ఉండొచ్చు..." నా కంఠస్వరమే నాకు కొత్తగా ధ్వనించింది.

సరస్వతి పక్కన ఎవరో ఉండి ప్రాంప్టింగ్ చెబుతున్నట్టుగా అనిపిస్తోంది.

"నేను ప్రస్తుతం ప్రయివేటు స్కూల్లో ఉద్యోగం చేస్తున్నాను. పెళ్లయిన తర్వాత మీరక్కడ నేనిక్కడ ఉండడం బావుంటుందా?"

"బావుండదు".

"మా ఆయన, నేను విడిపోయి చాలా సంవత్సరాలయింది. విడాకులు ఇంతవరకు తీసుకోలేదు. కొడుకును చూడడానికి రెండు వారాలకొకసారయినా మా ఇంటికి వస్తుంటాడు. మన పెళ్ళి అయ్యాక రాడులెండి. పెళ్లికి ముందే విడాకులు తీసుకుంటాను. అతను వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరు పిల్లలు కూడా..."

"... ..."

"మీరేం మాట్లాడడం లేదు".

"వింటున్నాను".

"ఇంకో సంగతి చెప్పడం మర్చిపోయాను. నాకో తమ్ముడు ఉన్నాడు. ఎం.బి.ఎ. పూర్తి చేసి రెండు సంవత్సరాలయింది. ఉద్యోగం లేదు. వాడు మనతోనే ఉండొచ్చు కదా? మీకు బాగా పలుకుబడి ఉందని సదానందం చెప్పాడు. మీ పలుకుబడి ఉపయోగించి వాడిని ఏ చిన్న ఉద్యోగంలో పెట్టిస్తే మీ మేలు మర్చిపోడు... ఉంటాను.. మీ కోసం ఎదురుచూస్తూ ఉంటాను. ...ఒక్కమాట... మా తమ్ముడికి పెళ్లి అయింది. ఒక కూతురు" అంది.

అవతలివయిపు నుండి ఫోను పెట్టేసిన చప్పుడు వినిపించాక ఫోను పెట్టేశాను. రెండు రోజుల తర్వాత ఫోను చేసింది. నెంబరు చూసి తీయలేదు. వారం తర్వాత సదానందం ఫోను చేసి, "ఊళ్లో లేవా ఏమిటి?" అడిగాడు.

"ఉన్నాను" అన్నాను.

"సరస్వతి ఫోను చేస్తోంటే నువ్వు తీయడం లేదట".

"కావాలనే తీయలేదు" అన్నాను.

అప్పుడయినా సదానందంతో నాకు పెళ్లి సంబంధాలు చూడవద్దని చెప్పి ఉండాల్సింది.

ఆ తర్వాత నాకు తారాబాయి ఒక సంబంధం తెచ్చింది. తారాబాయి నాకు బాగా తెలిసిన అమ్మాయి. రెండు మూడు రోజులకు ఒకసారయినా ఆఫీసులో నా గదికి వచ్చి పలకరించి అయిదూ పది నిమిషాలు కూర్చుని వెళ్తుంటుంది. తారాబాయి తీసుకు వచ్చింది రమాదేవి సంబంధం. రమాదేవిని నేను చూడలేదు. ఆమెతో ఫోనులోనయినా మాట్లాడలేదు. రమాదేవికి నలభయిరెండు సంవత్సరాలని, ఆదాయపు పన్నుశాఖలో పని చేస్తుందని తారాబాయే చెప్పింది.

"రమాదేవివాళ్లు మునుపు మా ఇంటిపక్కనే ఉండేవాళ్లు. చాలా చక్కగా ఉంటుంది. నలభయి రెండేళ్లన్నా చూడడానికి అలా కనిపించదు. ఏ ముప్పయ్యేళ్ల ఆమెలా ఉంటుంది" అంది తారాబాయి.

"మనిషికి అందమేనా ముఖ్యం?" అన్నాను.

"అహా... చెబుతున్నాను. వ్యక్తి మంచిదే కాని కొద్దిగా గీర ఉంది".

"ఇంతవరకు తను పెళ్లి ఎందుకు చేసుకోలేదు?"

"నచ్చినవాడు దొరకలేదట".

"నేనూ నచ్చకపోవచ్చు కదా?"

"నచ్చకపోతే మళ్లీ మళ్లీ ఎందుకు అడుగుతుంది?"

"ఒకసారి మాటల్లో మీ గురించి చెప్పాను. అప్పుడేం ఆసక్తి చూపించలేదు. ఆ తర్వాత వచ్చి మీ గురించి వివరాలు సేకరించింది. మీకు జీతం ఎంతొస్తుందని అడిగింది. చెప్పగానే 'ఒక్కడు, అంత ఏం చేసుకుంటాడు?' అంది. నిన్న సాయంత్రం మా ఇంటికి వచ్చి మిమ్మల్ని చూసిందట. మీరు నచ్చారట. మిమ్మల్ని పెళ్లి చేసుకోడానికి ఒక షరతు పెట్టింది.

"ఏమిటది?"

"ఆమె పేరున అయిదు లక్షలు బేంకులో వేయాలట".

"జాయింటు ఎకౌంట్ మీదా?"

"కాదు. ఆమె పేరు మీద".

నవ్వొచ్చింది. ముందు చెల్లించే ఆదాయపు పన్నులా ఉంది. "ఫిక్స్‌డ్ డిపాజిట్‌గానా?" అడిగాను.

"కాదు. సేవింగ్స్ ఎకౌంటులోనట".

"ఎందుకీ షరతు?" మా కంపెనీలో సంవత్సరానికి ఒకసారి జరిగే సేఫ్టీ వారోత్సవాలు గుర్తు వచ్చాయి. "నమ్మకం లేకా?" అడిగాను.

"ఏమో".

"నేను ఆమె పేరున వేసిన డబ్బు వెంటనే ఆమె తీసేసుకుంటేనో?"

"మీరు ఆమె పేరున వేసింది ఆమెదే అవుతుంది కదా?" అంది.

తారాబాయి ముఖంలోకి చూశాను. ఆమె అమాయకంగా అంటోందో, నన్ను అమాయకుడిగా తీసుకుంటోందో నాకు అర్థంకాలేదు. "చూడు తారా, ఆమె ఎవరో నాకు తెలియదు. చూడలేదు. ఆమె గురించి కొద్దిగానయినా తెలియదు. ఆమె అడగీ అడగ్గానే డబ్బులు ఎలా ఇస్తానని, ఆమె సంగతి వదిలెయ్, నువ్వేలా అనుకుంటున్నావు?" అడిగాను.

పది రోజులు గడిచాక తారాబాయి రమాదేవి ప్రస్తావన తీసుకురాగానే, "ఆమె మాట వదిలేయకూడదూ?" అన్నాను.

"ఇంకో సంగతి చెప్పడం మర్చిపోయాను. నాకో తమ్ముడు ఉన్నాడు. ఎం.బి.ఎ. పూర్తిచేసి రెండు సంవత్సరాలయింది. ఉద్యోగం లేదు. వాడు మనతోనే ఉండొచ్చు కదా? మీకు బాగా పలుకుబడి ఉందని సదానందం చెప్పాడు. మీ పలుకుబడి ఉపయోగించి వాడిని ఏ చిన్న ఉద్యోగంలో పెట్టిస్తే మీ మేలు మర్చిపోడు... ఉంటాను.. మీ కోసం ఎదురు చూస్తూ ఉంటాను. ...ఒక్కమాట... మా తమ్ముడికి పెళ్లి అయింది. ఒక కూతురు" అంది

ఏదో పెళ్లి విందులో ఎవరో నాగమణిని నాకు పరిచయం చేశారు. ఆమెకు నా వయసు ఉంటుంది. మాటకారి. "మీ గురించి సదానందం ఆ మధ్యే చెప్పాడు. నేను అగ్రికల్చరల్ డిపార్టుమెంటులో పని చేస్తున్నాను. ఒక్కతే కూతురు. దానికి పోయిన సంవత్సరమే పెళ్లి చేశాను. నాకు ఏ బాదరబందీ లేదు. మీరు కనీసం మూడు నెలల కిందటయినా పరిచయం అయి ఉంటే ఎంత బావుండేది? సదానందం చేసే పనులన్నీ ఇలానే ఉంటాయి. కానిచోట అవసరమయినవాళ్లను కూర్చోబెడుతుంటాడు. నాకు సంబంధం తెచ్చింది అతనే. నా ఖర్మకొద్దీ మూడు నెలల కిందట నా పెళ్లి అయింది. నాకు దొరికినవాడు పరమ దరిద్రుడు. నన్ను చంపుకుతింటున్నాడు. ఒక్క కాణీ నాకు ఇవ్వడు. నా డబ్బులకే అణా పైసలతో లెక్క అడుగుతుంటాడు. నేను ఎవరితో మాట్లాడినా అనుమానం. ఏ మూల నుంచో నక్కి నక్కి మనల్ని చూస్తూ ఉండొచ్చు... వీడెప్పుడు చస్తాడో ఏమో?" అంటోంటే ఆమెను ఎవరో పిలిచారు. వెళ్లిపోయింది. మళ్లీ నాకు కనబడలేదు.

రెండు వారాలు గడిచాక నాకు తటస్థించిన వ్యక్తి వరలక్ష్మి. "మీ నెంబరు సదానందం గారిచ్చారు. నా పేరు వరలక్ష్మి. మీరు ఫ్రీగానే ఉన్నారు కదూ?" అడిగింది ఫోనులో.

"ఫ్రీగానే ఉన్నాను. చెప్పండి" అన్నాను.

"నాకు నలభయి ఏడు సంవత్సరాలు నిండాయి... డిఫెన్సులో సివిలియన్‌గా పని చేస్తున్నాను..."

"ఎక్కడ?"

"సికింద్రాబాద్‌లో. ఉండడం చందానగర్‌లో... అన్నయ్య వాళ్ళింట్లో... ఒక్క గంటలో మిమ్మల్ని కలవడానికి వీలుంటుందా?"

"అంత అవసరమా?"

"అనిపిస్తోంది".

"ఇప్పుడు ఆఫీసులో ఉన్నాను".

"పోనీ, సాయంత్రం అయిదు తర్వాత వీలుంటుంది కదూ? మీకు కారు ఉంది కదూ? కారులో రండి. నేను కుకట్‌పల్లి జె.ఎన్.టి.యు.యు ఎదురుగా ఉన్న బస్‌స్టాపులో నుంచుని ఉంటాను... మీ కార్లో కూర్చున్నాక నా గురించి వివరంగా చెబుతాను".

"మిమ్మల్నెలా గుర్తుపట్టడం?"

"లేత పసుపురంగు చీర కట్టుకుని ఉంటాను. అడగకూడదు కాని అడగకుండా ఉండలేకపోతున్నాను..."


"అడగండి..."

"ఏం లేదు... మీరు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారా?"

"లేదు".

"మంచిది... మీకు మూడో నాలుగో

"అన్నా, నీకు భారతిని పరిచయం చేస్తున్నాను... నీకు ఎంతో అనుకూలమయిన వ్యక్తి అనిపిస్తోంది. ఈ మధ్య నువ్వు ఎవరి పెళ్లికో నెల్లూరు వచ్చినప్పుడు నిన్ను చూసిందట. నెల్లూరులో ఆమెకు సొంత ఇల్లు ఉంది. భర్త ఎయిర్‌ఫోర్సులో పని చేస్తూ చనిపోయి అయిదేళ్లు అయింది. నలభయి అయిదు సంవత్సరాలుంటాయి. పిల్లలు లేరు... ఇదో ఆమెకు ఫోనిస్తున్నాను..మాట్లాడు.."



ఇళ్లు ఉన్నాయని సదానందంగారు చెప్పారు. ఆస్థి పంపకాలు జరిగాయా?"

"ఇంకా జరగలేదు".

"నేను చనువు తీసుకుని సలహా ఇస్తే మీరేమనుకోరు కదూ?"

"అనుకోను"

"పంపకాలు నాలుగు భాగాలుగా చేయాల్సి వస్తుంది. మీ పిల్లలకు చెరో భాగం. ఒక భాగం మీకు. మిగిలిన నాలుగో భాగం మీ కాబోయే వ్యక్తికి... అంతా అనుకూలిస్తే... వెల్... నేను ఆ వ్యక్తి కావచ్చు కదా? మీరు వచ్చేప్పుడు చిన్న సహాయం చేసిపెడతారూ?"

"చెప్పండి".

"పరిచయం అయ్యీ అవ్వకముందు ఇలా అడగడానికి నాకూ ఇబ్బందిగా ఉంది. దయ చేసి నన్ను మరోలా అనుకోవద్దు. నాకు అత్యవసరంగా పాతిక వేలు కావాలి".

"చేతిలో, ఇంట్లో అంత డబ్బు ఉంచుకోను..."

"మీకు ఎ.టి.ఎం.కార్డు ఉండి ఉంటుంది... కదా? అప్పుగా ఇవ్వండి. ముందు తేదీలతో చెక్కులు ఇవ్వమంటే ఇస్తాను... నా సెల్‌లో ఎక్కువ నిమిషాలు లేవు... మీ కారు ఏ రంగులో ఉంటుంది, నెంబరు ఎంత?"

చెప్పాను.

"ఖచ్చితంగా నేను అయిదుంబావుకు అక్కడకు వచ్చి ఉంటాను. పావుగంట ఆలస్యమయినా ఏమనుకోకండి. బస్సులో రావాలి నేను" అంది.

ఆ సమయానికి వరలక్ష్మిని కలవాలనిపించలేదు. ఆ దారి మీంచే వెళ్లాను. నాకు ఎవరూ ఆ బస్‌స్టాపులో కనిపించలేదు. ఆ సాయంత్రం ఆమె నాకు ఫోను చేయలేదు. మరుసటి రోజు కాని, ఆ తర్వాత కాని నాకు ఆమె ఫోను చేయలేదు.

నేను చేస్తున్న పని నాకే బాగనిపించడం లేదు. నన్ను నేను మభ్యపెట్టుకుంటూ ఇతరులను మభ్యపెట్టడం నాకే ఎబ్బెట్టుగా అనిపించింది. నన్ను నేను తెలుసుకునే లోపల నా నీడ చాలా దూరం వెళ్లిపోయింది. తప్పు సదానందానిది కాదు. నా బాధ్యత ఎంతో ఉంది.

చివరిగా సదానందం నెల్లూరు నుండి ఫోను చేశాడు. "అన్నా, నీకు భారతిని పరిచయం చేస్తున్నాను... నీకు ఎంతో అనుకూలమయిన వ్యక్తి అనిపిస్తోంది. ఈ మధ్య నువ్వు ఎవరి పెళ్లికో నెల్లూరు వచ్చినప్పుడు నిన్ను చూసిందట. నెల్లూరులో ఆమెకు సొంత ఇల్లు ఉంది. భర్త ఎయిర్‌ఫోర్సులో పని చేస్తూ చనిపోయి అయిదేళ్లు అయింది. నలభయి అయిదు సంవత్సరాలుంటాయి. పిల్లలు లేరు... ఇదో ఆమెకు ఫోనిస్తున్నాను... మాట్లాడు..." అని ఫోను భారతికి ఇచ్చాడు.

"నమస్కారమండీ" అంది.

"నమస్కారమండీ".

"సదానందంగారు ఇవేళ చెప్పకమునుపే మీరు నాకు తెలుసండీ".

ఆమెతో ఏం మాట్లాడాలో తెలియడం లేదు. మాటల కోసం తడుముకోవలసి వస్తోంది. నాకు ఏ సంబంధం చూడొద్దని సదానందానికి చెప్పినా వినడం లేదు. వదిలించుకోవడం ఎలానో తట్టడం లేదు.

"నాకు పెన్షన్ వస్తోంది" అంది.

ఎంతని నేను అడగలేదు. తనే చెప్పింది.

"మీ ఆయన ఎలా చనిపోయారు?"

"గుండెజబ్బు వలన".

"నన్నని కాదు. మీరు ఎవరిని పెళ్లి చేసుకున్నా మీ పెన్షన్ ఆగిపోతుంది. నాది పెన్షన్ వచ్చే ఉద్యోగం కాదు. నా గురించి నిజం చెబుతున్నాను. వినండి. ఇప్పుడు నేను ఆస్పత్రిలో మంచం మీద కూర్చుని మీతో మాట్లాడుతున్నాను. రేపు నాకు ఓపెన్‌హార్ట్ సర్జరీ చేయబోతున్నారు. బతికి బయటపడతానో, లేదో తెలియదు. నా మూలాన మీరు మరోసారి విధవరాలు కాకూడదు..." నా మాట ముగించలేదు. భారతి వెక్కి వెక్కి ఏడుస్తోంది.

•